www.aknu.edu.in
: nannayavani@aknu.edu.in
: nannayanewstv
: Adikavi Nannaya University
: 9701293231

విశ్వవిద్యాలయ స్థాయి తొలి తెలుగు వార పత్రిక

# నన్నయ వాణి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

గౌరవ సంపాదకులు
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు
డా.తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ

పువ్వల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 3 | సంచిక : 2 | 10-10-2022 | పుటలు : 4


## ఇంటర్న్‌షిప్‌లను ప్రొఫెషనల్‌గా నిర్వహించండి


ఇంటర్న్‌షిప్ లపై టి.సి.ఎస్ ప్రతినిధులతో వీసీ (ఫైల్ ఫోటో)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించాలనే ఉన్నత ఆలోచనలతో ప్రారంభించిన ఇంటర్న్‌షిప్‌లను ప్రొఫెషనల్‌గా నిర్వహించాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ఇంటర్న్‌షిప్‌లకు సంబంధించి వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ నూతన విద్యా మార్గదర్శకాలలో భాగంగా సీఎం జగన్మోహన్ రెడ్డి, ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్యామలరావు,రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య హేమచంద్రారెడ్డి ల ప్రోత్సాహంతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ డిగ్రీ కళాశాలలలోని విద్యార్థులందరికీ ఇంటర్న్ షిప్ అవకాశాలను కల్పించామన్నారు. ఇంటర్న్‌షిప్‌లను ఆయా సంస్థలు సమర్ధవంతంగా నిర్వహించాలని, విద్యార్థులు ఎంతో శ్రద్ధతో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. విశ్వవిద్యాలయం పరిధిలోని అల్లూరి సీతారామరాజు జిల్లా, డా.బి.ఆర్. అంబేద్కర్ కో జిల్లా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కాకినాడ, ఏలూరు జిల్లాలో మొత్తం 35415 మంది విద్యార్థులలో 9329 మంది విద్యార్థులకు ఫిజికల్ ఇంటర్న్‌షిప్‌లను, 26418 మంది విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లకు అవకాశాలు కల్పించామన్నారు. జిల్లాల వారిగా వివరాలను తెలియజేస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో 616 మంది విద్యార్థులల 88 మంది విద్యార్థులకు ఫిజికల్ గా 528 మంది విద్యార్థులకు వర్చువల్‌గా ఇంటర్న్‌షిప్ అవకాశాలను కల్పించామన్నారు. అలాగే డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 7457 మంది విద్యార్థులలో 1382 మందికి ఫిజికల్ గా, 6022 మంది విద్యార్థులకు వర్చువల్‌గా ఇంటర్న్‌షిప్ కల్పించామన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని 8613 మంది విద్యార్థులలో 2874 మంది విద్యార్థులకు ఫిజికల్ గా, 5739 మందికి వర్చువల్‌గా ఇంటర్న్‌షిప్ అవకాశాలిచ్చామన్నారు. తూర్పు గోదావరి జిల్లాలోని 5360 మంది విద్యార్థులలో 2154 మందికి ఫిజికల్ గా, 3198 మందికి వర్చువల్ గా ఇంటర్న్‌షిప్ అవకాశాలిచ్చామన్నారు. కాకినాడ జిల్లాలో 9129 మంది విద్యార్థులలో 2104 మంది విద్యార్థులకు ఫిజికల్ గా, 7475 వర్చువల్ గా ఇంటర్న్‌షిప్‌లను కల్పించామన్నారు. ఏలూరు జిల్లాలో 4240 మంది విద్యార్థులలో 727 మందికి ఫిజికల్ గా, 3456 మంది విద్యార్థులకు వర్చువల్ గా ఇంటర్న్‌షిప్ అవకాశాలను కల్పించామన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఆరు జిల్లాల్లో విద్యార్థులకు చక్కని ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించడంలో ఆయా జిల్లాల కలెక్టర్ లు, యూనివర్సిటీ డీన్ అకడమిక్ ఆఫైర్స్ ఆచార్య పి.సురేష్ వర్మ, అనుబంధ కళాశాలల అసోసియేషన్ నాయకులు హబీబ్ బాషా, వికాసా పీడీ లచ్చారావు, టి.సి.ఎస్ సంస్థ ప్రతినిధులు ఎంతో సహకరించారని వారికి అభినందనలు తెలియజేసారు.

### విద్యార్థులందరికీ నైపుణ్యాల పెంపు



ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ చక్కని ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఆలోచనలతో ప్రారంభించిన ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ విజయవంతంగా నిర్వహిస్తున్నాం. డిగ్రీ విద్యార్థులకు మొత్తం పది నెలల ఇంటర్న్‌షిప్ అవకాశాలను కల్పిస్తూ మెరుగైన నైపుణ్యాభివృద్ధికి కృషి చేస్తున్నాం. డిగ్రీ మొదటి సంవత్సవం విద్యార్థులు రెండు నెలల కమ్యూనిటీ సర్వీస్ ప్రోజెక్టు, ద్వితియ సంవత్సరం విద్యార్థులు రెండు నెలల ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్, తృతియ సంవత్సరం విద్యార్థులు ఆరు నెలల ఇంటర్న్‌షిప్ / జాబ్ ట్రైనింగ్ / ప్రోజెక్టు రూపంలో పది నెలల ప్రత్యేక శిక్షణలో విద్యార్థులు నైపుణ్యాలను పొందుతారు. తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అవసరమైన పూర్తి నైపుణ్యాలు, సామర్థ్యాలు విద్యార్థులు సంపాధించుకొని ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడతారు. ఇంటర్న్‌షిప్‌లు సంవర్ధవంతంగా నిర్వహించేందుకు సహకరించిన విశ్వవిద్యాలయ అధికారులు డాక్టర్ ఎ.మట్టారెడ్డి, డాక్టర్ ఎన్.ఉదయ్ భాస్కర్, డాక్టర్ పి.విజయ నిర్మలకు అభినందనలు.

**ఆచార్య పి.సురేష్ వర్మ, డీన్ అకడమిక్ ఆఫైర్స్**

### చక్కని ఇంటర్న్‌షిప్‌లు కల్పించినందుకు అభినందనలు



ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులకు తొలి దశలో రెండు నెలల ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ ద్వారా లైఫ్ స్కిల్స్ అభివృద్ధి చెందుతాయి. తృతీయ సంవత్సరం ఆరవ సెమిస్టర్ లో ఆరు నెలల ఫుల్ టైమ్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ ను చేయడం ద్వారా విద్యార్థులకు డిగ్రీ పూర్తి చేసే లోపు సంబంధిత ఫీల్డ్ లలో నైపుణ్యం సాధించి సత్వరంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి. లైవ్ వర్క్ పై అవగాహన పెంచి విద్యార్థులలోని నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఉన్నత ఉద్యోగ అవకాశాలకు ఇంటర్న్‌షిప్‌లు దోహదపడుతుంది. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఆరు జిల్లాలలో అన్ని డిగ్రీ అనుబంధ కళాశాలల విద్యార్థులకు తక్కువ సమయంలో ఇంటర్న్‌షిప్ అవకాశాలను కల్పించేందుకు ప్రోత్సహించిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, డీన్ అకడమిక్ ఆఫైర్స్ ఆచార్య పి.సురేష్ వర్మ మరియు జిల్లాల కలెక్టర్ లకు, వికాసా పీడీ లచ్చారావులకు అనుబంధ కళాశాలల నుండి అభినందనలు.

**హబీబ్ బాషా - జాయింట్ సెక్రటరీ,**
**ఆంధ్రప్రదేశ్ స్టేట్ డిగ్రీ కాలేజెస్ మేనేజ్మెంట్ అసోసియేషన్**

## డి.ఎస్.టి సతి ప్రాజెక్ట్‌కు ప్రతిపాదనలు



డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కు సంబంధించిన సతి ప్రాజెక్టుకు ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేఎల్ యూనివర్సిటీ గుంటూరు కు చెందిన బయోటెక్నాలజీ ఆచార్యులు జానకిరామయ్య నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావును మర్యాదపూర్వకంగా కలిశారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు విశ్వవిద్యాలయాలు సంస్థల భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వ డిఎస్టి సతి ప్రాజెక్టు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారని చెప్పారు. సుమారు 60 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో సతి ప్రాజెక్టు ప్రతిపాదనలను రూపొందించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సైన్స్ విద్యార్థులకు పరిశోధకులకు ఉపయోగపడే విధంగా డి.ఎస్.టి సతి ప్రాజెక్టు ఉండబోతుందని, దీని ద్వారా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సెంట్రల్ ల్యాబ్ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. డి.ఎస్.టి సతి ప్రాజెక్టుకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పూర్తి సహకారాన్ని అందిస్తుందని తెలియజేశారు. సతి ప్రాజెక్ట్ కు సంబంధించి కేఎల్ యూనివర్సిటీ గుంటూరు వారు లీడ్ యూనివర్సిటీగా వ్యవహరిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సతి ప్రాజెక్ట్ లీడ్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ఆచార్య జానకిరామయ్య, నన్నయ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డా.ఎ. మట్టారెడ్డి, విశ్వవిద్యాలయ అధికారులు విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు.

**అక్టోబర్ 11**

### అంతర్జాతీయ బాలికా దినోత్సవం



ఆకాశంలో సగం మనం.
జనం గుండె చప్పుళ్ళలో సగం మనదే.
శైశవం నుండి ఏటికేడాది జీవితానికి ఎదురీది
నిలబెట్టుకొని విద్యలో, విజ్ఞానంలో,
ఉద్యోగాల్లో, ఉపాధి రంగాల్లో....
మనకోసం మనం సాధించుకున్న హక్కుల్లో....
మనవైన ఆలోచనల్నీ... మన ఆకాంక్షల్నీ...
గగనమంతటా గాలిపటాల్లా ఎగరేస్తున్న
వాళ్ళం మనం. అసూయల్నీ, అసహనాల్నీ
తొక్కుకుంటూ ఒక్కొక్క మైలురాయి
దాటుకుంటూ అధిగమిస్తూ వస్తున్నవాళ్ళం!!
మాటల్నే కాదు, మనసుల్నీ విస్తరిస్తూ సజీవ
స్వరాల అల్లికజిగిబిగితో రేపటి తరాలకి కొత్త
ఊపిరిలందిస్తూ, నూతన ఉత్తేజంతో
మేల్కొల్పుతూ,అనంత జీవరాగ ప్రస్తార,
జాగృతి యాత్రలో ఆలాపన సాగిస్తూనే
ఉందాం!!

- శీలా సుభద్రాదేవి




### ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

**అక్టోబర్ 15**

### ప్రపంచ విద్యార్థుల దినోత్సవం




మీదే మీదే సమస్త విశ్వం!
మీరే లోకపు భాగ్యవిధాతలు!
మీ కోసమే ఈ ప్రభావిభాతమ్ము!!

- నన్నయవాణి

**అక్టోబర్ 9**

### ప్రపంచ తపాల దినోత్సవం




" చచ్చిపోతున్న ఉత్తరం "

' హలో! 'అనే ఒక్క బాణంతో రసార్ద్ర జీవ విన్యాస సంపుటాన్ని చంపకండి.

" ఎంత చదివినా తీరని శిథిల తాళపత్రంలా, పెట్టి అడుగున దాచుకున్న కోహినూరు వజ్రంలా నిత్య హరిత స్వప్న ప్రకాశం ఉత్తరం!! "

- ఆచార్య ఎన్.గోపి

## సంపాదకీయం



# కడియపులంక

ఇక్కడ మొక్కే జీవనాధారం. మొక్కే ప్రాణాధారం. ఇక్కడ గడ్డి మొక్క కూడా సౌందర్య దృశ్యమే. ఇక్కడ ప్రతి పువ్వు ఒక పసిపాప బోసి నవ్వు. ఇక్కడ అడుగు పెట్టేసరికి ప్రతి మనిషి కవి అవుతాడు. పసిపిల్లవాడవుతాడు.పచ్చని ఆకులతో మాట్లాడుతాడు. పూలతో ఆడుకుంటాడు. సౌందర్యాన్వేషణలో తాత్త్వికుడవుతాడు.

ఇక్కడ ఆకుపచ్చని పూలవనాల మధ్యన ప్రకృతి తన సమస్త అందాలను ఆరబోసినట్లు ఉంటుంది. రాత్రిపూట వెన్నెల ఇక్కడి వరకు తెల్లగా ప్రకాశించి నేలపైకి వచ్చేసరికి ఇంద్రధనుస్సులోని రంగులుగా మారిపోతుంది. ఆ పూలవనాల మధ్య మనిషి తన నిజమైన మానవత్వాన్ని ఆవిష్కరించుకుంటాడు. ప్రకృతి ముందు తానెంతో, తానేమిటో తెలుసుకుంటాడు. ఇలా మనిషి మనసును సుకుమారంగా మార్చేయగల సుందర ప్రదేశాలు కడియపులంక పూలవనాలు.

" చిగుళ్ల ఎర్రదనంతో, పువ్వుల తెల్లదనంతో, ఆకుల పచ్చదనంతో ఉంటుంది మొక్క. అందుకే మొక్క భారతీయ జాతీయ పతాక " అన్నారు కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి.

కడియం ప్రకృతి కాంత సౌందర్యాన్ని దిగుణీకృతం చేస్తున్న బంగారు కడియం. అదే చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి గారిని ఇక్కడ మహాకవిని చేసింది.

ఆంధ్రప్రదేశ్ లోని తూర్పుగోదావరి జిల్లాలో రాజమండ్రి నగరానికి సమీపంలో 16వ నెంబరు జాతీయ రహదారిని అనుకుని కడియపులంక పూలవనాలు ఆరు వేల ఎకరాల విస్తీర్ణానికి పైబడి వేయి నర్సరీలు విస్తరించి ఉన్నాయి. 110 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర. ఇది ఒక మొక్కల ప్రపంచం. సృజనాత్మక వ్యవసాయానికి చిరునామా.

రావు చిన్నారావు అనే వెలమదొర 1902 ప్రాంతంలో మొక్కలకు అంటుకట్టే విధానాన్ని తెలుసుకొని పూల మొక్కల పెంపకం, పూలను అమ్మడం, అంటు కట్టడం ద్వారా మొక్కల పెంపకం అనే ప్రక్రియకు రాయల్ నర్సరీ ద్వారా కడియపులంకలో శ్రీకారం చుట్టారు. మట్టి పిడతలో తమిళనాడు కృష్ణగిరి ప్రాంతంలో మామిడి మొక్కలను అంటుకట్టడం, పెంచడం, వాటిని అమ్మకం చేయడం ఒక వ్యాపారంగా సాగుతున్న పరిస్థితుల్ని చిన్నారావు అవగాహన చేసుకుని అటువంటి నేపథ్యాన్ని ఇక్కడ సృష్టించారు.రైతులు అనుసరించారు.

అలా మొదలైన పూల మొక్కల పెంపకం దేశ విదేశాలకు మొక్కల్ని సరఫరా చేసే వ్యవస్థగా మారింది. నేడు నర్సరీలు ఆన్లైన్లోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ప్రత్యేకమైన వెబ్సైట్లను రూపొందించుకున్నాయి. ఒక్క క్లిక్ తో వ్యాపారం జరిగిపోతుంది. సామాజిక సేవలో భాగంగా పాఠశాలలకు,స్వచ్ఛంద సంస్థలకు ఉచితంగా మొక్కలనందిస్తున్నారు.

ఈ కడియపులంక భూలోకంలో నందనోద్యానవనం. నేడు గ్లోబల్ వార్మింగ్ కి ఉపశమనం ఈ పూలవనాలు. ప్రకృతి రామణీయకానికి నిలువుటద్దం ఈ పూలవనాలు. అంటు కట్టడంలో, ప్రయోగాలు చేయడంలో.... వృక్ష ప్రయోగశాలలు ఈ పూలవనాలు.

ఏ ప్రొఫెసర్లు, ఆభిజాత్య గర్వాలు లేని ఉద్యానవన విశ్వవిద్యాలయాలు. ప్రభుత్వ సాయమే లేని స్వయంకృషికి తార్కాణాలు. వేలాదిమందికి పని కల్పించిన సుందరమైన కుటీర పరిశ్రమలు.నిర్మలమైన నర్సరీ రైతుల హృదయాలు.


ఒక్క మాటలో చెప్పాలంటే ఈ కడియపులంక పూలవనాలు... గోదావరి జిల్లాల తెల్లకాగితం మీద గెజిటెడ్ పచ్చ ఇంకు సంతకాలు.

రాజమహేంద్రవరాన్ని సందర్శించిన సందర్భంలో.... ఒకసారి మిమ్మల్ని మీరు మర్చిపోవడానికి, అపరిమితమైన ఆనందాన్ని, ఆరోగ్యాన్ని పొందటానికి ఒక్కసారి అలా నర్సరీల్లో అడుగుపెట్టి కాసేపు విహరించి రండి!!వీలైతే నాలుగు మొక్కలు కొని మీ పెరట్లో,కుండీల్లో నాటండి.అంతకు మించిన ఆనందం ఇంకేముంటుంది.

డా.తలారి వాసు

# అలనాటి కోకనాడ

## పుస్తకం




" అలనాటి కోకనాడ " అనే పుస్తకం కేవలం కాకినాడ వాసులకే పరిమితం కాకుండా దేశ ప్రజలకు చక్కని సమాచారాన్ని అందిస్తోంది. తరాలు మారుతున్నాయి. మనుషులు వారి తత్వాలలో కాలానుగుణంగా ఎన్నో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. అలాగే ఒక చిన్న మత్స్యకార గ్రామం స్థాయి నుంచి విదేశీయుల పాలనలో వాణిజ్య కేంద్రంగా అంతర్జాతీయ వ్యాపారానికి స్థావరంగా భిన్న సంస్కృతులకు, విభిన్న సంప్రదాయాలకు ఆలవాలంగా పెరిగిన కాకినాడ నగర విశిష్టతను వైభవాన్ని ముందు తరాల వారికి అందించాలనే సత్సంకల్పంతో సంకలనకర్త డాక్టర్ గొడవర్తి సత్యమూర్తి ఈ సంకలనాన్ని మనకందించారు.

అలనాటి కాకినాడ ఒక విలక్షణ నగరం. కెనడా లాంటి నగరం ప్రస్తుతం వ్యవహరిస్తున్న కాకినాడ పేరు వెనుక నాలుగైదు పేర్లు కాలక్రమంలో రూపాంతరం చెందాయనే విషయం ఇప్పటి వారికి ఆశ్చర్యంగానే ఉంటుంది. కాకినాడ పేరుకు గల చరిత్రపై ఈ పుస్తకం పూర్తి అవగాహనను కల్పిస్తుంది.

డచ్ వారి పాలన, ఫ్రెంచ్ వారు ఈ రేవు పట్టణంలో ప్రవేశించిన తర్వాత బ్రిటిష్ వారు పాలనా పగ్గాలు చేపట్టడం, డచ్ వారి హయాంలో జగన్నాధపురంలో నాణేలు ముద్రించే టంకశాల, డచ్ వాస్తు శిల్ప నైపుణ్యంతో నిర్మించిన కట్టడాలు, చర్చి స్క్వేర్ లో గల క్రైస్తవ మందిరాలు 1860 దశకంలో ఏర్పాటు చేసిన సీజీఎం స్కూల్, రెండవ ప్రపంచ యుద్ధానంతరం ప్రారంభించిన ఇంజనీరింగ్ కళాశాల వివరాలు ఈ పుస్తకం మన ముందుంచింది.

జగన్నాధపురం చరిత్ర, కొచ్చిన్ కంటే పెద్దదైన కాకినాడ ఓడరేవు చరిత్ర,కోరంగి గత వైభవం, తెరుచుకునే వంతెన, ఓడల నిర్వహణ, కోరంగి రేవును కబలించిన పెను తుఫాను, తీరానికి శ్రీరామరక్ష అయిన మడఅడవులు వాటి వివరాలను ఈ పుస్తకం విశదీకరించింది.

పరాయి పాలనకు వ్యతిరేకంగా కాకినాడ పౌరుల పాత్ర కీలకమైంది. బ్రిటిష్ వారి పాలనలో ఈ నగరం ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంది. యూరోపియన్ వర్తక స్థావరాలు, ఇంగ్లీషుల క్లబ్ ధ్వంసం, కాకినాడ దొమ్మి కేసు, కాకినాడ బాంబు కేసు, చరిత్రపుటల్లో అల్లూరి సీతారామరాజు పాత్ర, 1923 కాకినాడలో జరిగిన జాతీయ కాంగ్రెస్ మహాసభ, సుభాష్ చంద్రబోస్ పర్యటన మొదలైన విషయాలు చెప్పటం ద్వారా ఈ పుస్తక లక్ష్యం మనకు అర్థమవుతుంది.

స్వరాజ్య సైనికులైన బులుసు సాంబమూర్తి, దుర్గాబాయి దేశ్ముఖ్, ప్రతివాద భయంకరాచారి, డాక్టర్ చెలికాని రామారావు,మల్లిపూడి పల్లంరాజు, జాతీయ నాయకులతో పైడా వారి అనుబంధం,అనేకమంది స్వాతంత్ర్య సమరయోధుల వివరాలను ఈ పుస్తకం మనకందించింది.

విద్యాలయాల నిర్మాణంలో పిఠాపురం రాజావారి సహకారం, సాహిత్య చరిత్రలో రాజావారి మహోన్నత వ్యక్తిత్వం, అప్పటి విద్యాలయాలు వాటి వివరాలు రఘుపతి వెంకటరత్నం నాయుడు, పెద్దాడ రామస్వామి వంటి మహోన్నతమైన ఉపాధ్యాయుల గురించి, కాకినాడ పౌరులపై బ్రహ్మ సమాజ ప్రభావం, రంగరాయ వైద్య కళాశాల ఏర్పాటు, కృత్తివెంటి పేర్రాజు పంతులు, మల్లాడి సత్యలింగ నాయకర్ గారి దాతృత్వంతో ఎమ్మెస్ఎన్ చారిటీస్ విద్యాసంస్థల ఏర్పాటు ఈ విషయాలన్నీ మనకు తెలుస్తాయి.

అలనాటి కాకినాడ కళలకు నిలయం. సంగీత సాంస్కృతిక కార్యక్రమాలకు వేదిక.కాకినాడ సరస్వతి గానసభ,సంగీత కళాసరస్వతి, హిందూ నాటక సమాజం, యంగ్మెన్ హ్యాపీ క్లబ్ లాంటి సంస్థల ద్వారా అనేకమంది చిత్ర ప్రముఖులు సి. పుల్లయ్య దర్శకులు, సున్నిత హాస్యానికి మూలపురుషుడైన గండికోట జోగినాధం, పద్మశ్రీ రేలంగి, అత్తగారి పాత్రకి చెరగని ముద్ర అయిన సూర్యకాంతం, అందాల నటుడు హరనాథ్, విబి రాజేంద్రప్రసాద్, నటసార్వభౌమ ఎస్వీ. రంగారావు, విలక్షణ నటుడు రావు గోపాలరావు, నటి, నిర్మాత అంజలీదేవి మొదలగు వారిని చిత్రకళా పరిశ్రమకు అందించింది అలనాటి కోకనాడ.


కాకినాడ అభివృద్ధికి కృషి చేసిన కాకినాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ది గోదావరి చాంబర్ ఆఫ్ కామర్స్ పాత్ర, ఎరువుల నగరంగా ఆవిర్భావం, దేవులపల్లి కృష్ణశాస్త్రి, గుడిపాటి వెంకటచలం, డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు అడుగుజాడలు మనకు కాకినాడలో కనిపిస్తాయి.

అందుబాటులో లేని అలనాటి చిత్రాలు ఈ గ్రంథంలో ప్రచురించారు. అందుకే ఈ పుస్తకం చాలా అమూల్యమైనది.ఇటీవలే సెప్టెంబర్ 2022లో ప్రచురించారు. అధ్యాపకునిగా సర్కార్ ఎక్స్ప్రెస్ స్థానిక దినపత్రిక సైకాలజీ టుడే మాసపత్రిక గౌరవ సంపాదకుడిగా వ్యవహరించిన జి సత్యమూర్తి గారు అలనాటి కోకనాడ సంకలనం సామాజిక శాస్త్ర పరిశోధకులకు, చరిత్ర మరియు టూరిజం విద్యార్థులకు ఎంతో తోడ్పడుతుందనేది వాస్తవం.

**పుటలు: 245,**
**వెల: 300**
**ప్రతులకు**
**9949588222**

సమీక్ష : డా.బిక్కని బాలకృష్ణ
రాజనీతిశాస్త్ర విభాగం,అనూర్.

## ఒంటరితనం..




ఒక్కోసారి 'రోజు'అనేది....
ఎవరి కంటా పడకుండా,
ఎవర్ని చూడకుండా,
అరణ్యంలో విరిసి వాడిపోయిన
పువ్వులా గడిచిపోతుంది..
మనకు మనమే బోర్ కొట్టే
సందర్భాలెన్నో
మనకు మనమే వెలి వేసుకుంటాం..
మన కళ్ళని ఏ టీవీకో,చరవాణికో
అరువు ఇచ్చేస్తాం..
శరీరాన్ని మంచానికి బందీ
చేసేస్తాం....
మనసుని ఆలోచనలకు పరిమితం
చేస్తాం
నిశ్శబ్దం మన గదులు నిండా
అలుముకుంటుంది..
ఆకలి అనేది ఆ క్షణంలో మన శత్రువు
అవుతుంది....
గడియారం తన పని తాను చేసుకొని
పోతుంది..
చూస్తూ చూస్తూనే రోజు
గడిచిపోతుంది...
ఒంటరిక్షణాలు ఖాతాలో మరొక్కరోజు
జమ చేయబడుతుంది...
క్రమేపి ఒంటరితనం అలవాటు
అయిపోతుంది....!

**బి.సుశాంత్ కుమార్,**
**బి.ఎడ్,ఆదికవి నన్నయ యూనివర్సిటీ**

## మంచి మాట

**మనం చేసే ప్రతి ఆలోచన మన శరీరాలు అనే ఇనుప ముద్దలపై పడే చిన్న సుత్తి దెబ్బల లాంటిది. దాని నుండి మనం ఏమి కావాలని అనుకుంటున్నామో అలా రూపొందుతుంది. మన ఆలోచనలు ఎలా తయారు చేస్తే అలా అయ్యాం మనం. అందువల్ల మీరేం ఆలోచిస్తున్నారు అనే దాని పట్ల జాగ్రత్త వహించండి.**



*Each thought is a little hammer blow on the lump of iron which our bodies are, manufacturing out of it to be. We are what our thoughts have made us; so take care of what you think.*

– స్వామి వివేకానంద

# నన్నయవాణి నిర్వహణ ప్రశంసనీయం



విశ్వవిద్యాలయ స్థాయిలో వారపత్రికను ప్రచురించడం ఒక సాహసం. ప్రతి సంచికను చాలా ప్రొఫెషనల్ గా ప్రచురించడం అంకితభావానికి నిలువెత్తు నిదర్శనం. వివిధ మీడియా సంస్థలు ప్రచురిస్తున్న దినపత్రికలకు ఏ మాత్రం తీసిపోని విధంగా ప్రతీ సోమవారం వాట్సప్ లలో కనువిందు చేస్తుంది. విశ్వసనీయత ప్రాతిపదికన విశ్వవిద్యాలయానికి సమాజానికి వారధిగా, సమాచార సారధిగా నన్నయవాణి నలుదిశలా విస్తరించడం అభినందనీయం. విశ్వవిద్యాలయ అభివృద్ధిని ప్రపంచానికి తెలియజేస్తున్న నన్నయవాణికి అక్షరనీరాజనాలు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జగన్నాథరావు గారు, రిజిస్ట్రార్ ఆచార్య అశోక్ గారు ప్రోత్సహంతో పని చేస్తున్న మీడియా సెల్ సమన్వయకర్త సోదరుడు పువ్వల ఆనంద్ కి , డా . తలారి వాసు గారికి అతని బృందానికి నన్నయవాణి వార్షికోత్సవ శుభాకాంక్షలు. పుస్తక సమీక్షలు, గొప్పవాళ్ళ జీవితాలను ప్రచురించడం, ప్రతి సందర్భాన్ని పురస్కరించుకొని ప్రత్యేక వ్యాసాలు రాయడం నన్నయ వాణి ప్రత్యేకత. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని, అక్షరానికి లక్ష్యాన్ని జోడించి విశ్వవిద్యాలయం ఖ్యాతిని దశదిశలా వ్యాప్తి చేయాలని ఆకాంక్షిస్తున్నాను.

**ఎన్.శేషారెడ్డి, చైర్మన్, ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఇన్సిట్యూట్స్**

## ఆదికవి అక్షరమాలిక - నన్నయ వాణి



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అన్ని కార్యక్రమాలను కవర్ చేస్తూ ఆదికవికి నిజమైన అక్షరమాలికగా నన్నయవాణి వారపత్రిక ప్రతీ సోమవారం అందరికి చేరువవుతుంది. విశ్వవిద్యాలయం కార్యక్రమాల శ్రమ సంపదను భవిష్యత్ తరాలకు చారిత్రక సాక్ష్యం చేయడం ఎంతయినా అభినందనీయం. ఓ పత్రికను బయటకు తీసుకురావడం అంటే ఎంతో గొప్ప విషయం. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారు ఉన్నత ఆలోచనలతో నన్నయవాణి పత్రికను ప్రారంభించి విశ్వవిద్యాలయంలో ఒక క్రొత్త ఆవిష్కరణ చేసి నందుకు ఆయన్ను అభినందిస్తున్నాం. రచనా సామర్థ్యం , సమాచార సేకరణలో విభిన్న శైలి ఉన్నప్పుడే ఏ పత్రిక అయినా రాణిస్తుంది. రాజకీయ పత్రికల నిర్వహణతో పోలిస్తే విద్యారంగ పత్రికల నిర్వహణ కత్తిమీద సాము అనే చెప్పాలి. ఇలా కత్తిమీద సాము చేస్తూ, కలాలకు పదునుకు వేదికగా నన్నయవాణి సర్వ వ్యాప్తం కావడం చాలా ఆనందం కలిగిస్తోంది. పరిపాలకుల ఆసక్తి ఉన్నప్పుడే విద్యాసంస్థల పత్రికలు ముందుకు సాగుతాయనడానికి నిదర్శనం నన్నయవాణి. విశ్వవిద్యాలయంలో జరిగే వివిధ గోష్టులు, ప్రముఖుల ఉపదేశాలు శాశ్వతంగా పత్రిక రూపంలో భద్రపరిచే తీరు భవిష్యత్ తరానికి ఎంతో ఉపయోగం అనే చెప్పాలి. వార్షికోత్సవం సందర్భంగా అందరికి శు భాకాంక్షలు.

**టి.కె.విశ్వేశ్వరరెడ్డి**
**గౌరవాధ్యక్షులు, ప్రైవేటు అఫిలియేటెడ్ కాలేజెస్ మేనేజ్మెంట్ అసోసియేషన్**

## అభివృద్ధికి అభినందనలు..



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ద్వారా నడపబడుతున్న నన్నయవాణి విశ్వవిద్యాలయ వారపత్రిక రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు గారికి, రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్ గారికి, ఎడిటోరియల్ బృందానికి ఆదికవి నన్నయ యూనివర్శిటీ అఫిలియేటెడ్ యూజీ, పీజీ కాలేజెస్ మేనేజ్మెంట్ అసోసియేషన్ తరుపున హృదయపూర్వక శుభాకాంక్షలు. నన్నయవాణి పత్రిక విశ్వవిద్యాలయ ఖ్యాతిని ముందుకు తీసుకువెళుతుంది. నన్నయవాణి ద్వారా విశ్వవిద్యాలయ సమాచారం అనుబంధ కళాశాలలకు తెలుస్తుంది. వీసీ జగన్నాథరావు గారు నన్నయవాణి పత్రిక స్థాపించడం మాత్రమే కాకుండా ఇంజనీరింగ్ కాలేజ్ కి ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు తీసుకురావడం, ఎల్.ఎం.ఎస్ ప్రోగ్రామ్స్ నిర్వహించడం, యూనివర్శిటీకి ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్ వంటివి తీసుకువచ్చారు. ప్రస్తుతం నాక్ గుర్తింపులో మంచి గ్రేడ్ సాధించాలనే లక్ష్యంతో పని చేస్తున్నారు. ఇటువంటి వీసీని ప్రభుత్వం మరోసారి వీసీగా కొనసాగించాలని మేనేజ్మెంట్ అసోసియేషన్ తరుపున కోరుతున్నాం.

**కె.వి.ఆర్.ఎన్.నరసింహారావు**
**ప్రెసిడెంట్, అక్నూ ప్రైవేటు అఫిలియేటెడ్ కాలేజెస్ మేనేజ్మెంట్ అసోసియేషన్**

## వర్సిటీలకు కమ్యూనికేషన్ కీలకం



ఏ సంస్థ అయిన అభివృద్ధి చెందాలంటే కమ్యూనికేషన్ కీలక పాత్రను పోషిస్తుంది. సంస్థకు సంబంధించిన సమాచారం క్షేత్రస్థాయికి చేరుకున్నప్పుడే ఆ సంస్థ యొక్క ప్రగతి ప్రజలందరికీ తెలుస్తుంది. కమ్యూనికేషన్ లో పత్రికలు ప్రధానమైనవి. ఇటువంటి పత్రికను విశ్వవిద్యాలయ స్థాయిలో "నన్నయవాణి" పేరుతో స్థాపించిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారికి అభినందనలు. విశ్వవిద్యాలయ వీసీ గా బాధ్యతలు స్వీకరించిన ఆరు నెలల్లోనే నన్నయవాణిని ప్రారంభించి రెండు సంవత్సరాలు ఎంతో విజయవంతంగా నడుపుతున్నందుకు సంపాదక బృందానికి అభినందనలు. ప్రతీ రోజు విశ్వవిశ్వవిద్యాలయ అభివృద్ధిని ఆకాంక్షించే వీసీ జగన్నాథరావు గారికి, నన్నయవాణి సంపాదకులకు ఆదికవి నన్నయ యూనివర్శిటీ ప్రైవేటు అఫిలియేటెడ్ కాలేజెస్ మేనేజ్మెంట్ అసోసియేషన్ తరుపున శుభాకాక్షలు తెలుపుతున్నాం.

**ఎన్.వి.రమణరావు**
**జనరల్ సెక్రటరీ, అక్నూ ప్రైవేటు అఫిలియేటెడ్ కాలేజెస్ మేనేజ్మెంట్ అసోసియేషన్**

## నిరాటకంగా నన్నయవాణి



రెండు సంవత్సరాల పాటు వందకు పైగా నన్నయవాణి సంచికలను అందించి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధిని ప్రపంచానికి తెలియజేస్తున్న వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారి కృషి హర్షనీయం. కోవిడ్ సమయంలో కూడా నన్నయవాణి విశ్వవిద్యాలయ పత్రిక ఆన్లైన్ మాధ్యమాల ద్వారా అందరికీ చేరువయింది. కోవిడ్ సమయంలో వీసీ జగన్నాథరావు గారు సమర్థవంతమైన పాలనలో ఆన్లైన్ వెబినార్స్, డిజిటల్ క్లాసులు ప్రత్యేకతలుగా భావించాలి. ప్రస్తుతం ఇంటెన్షిప్ లను కూడా ఎంతో విజయవంతంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయంలో జరిగే ఇటువంటి కార్యక్రమాలకు నన్నయవాణి చారిత్రక ఆధారంగా ఉంది. విశ్వవిద్యాలయ వారపత్రిక నన్నయవాణి మరింత అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షిస్తున్నాను.

**ఎ.బి.నాయుడు,**
**ఈసీ మెంబర్, ఏ.పి. స్టేట్ డిగ్రీ కాలేజ్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్**

## కళాశాలలకు వర్సిటీకి నన్నయవాణి వారధి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఎక్కువ అనుబంధ కళాశాలలతో ఉన్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో సమాచార వ్యవస్థ ఎంతో పటిష్టమైనది. ముఖ్యంగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారి నాయకత్వంలో స్థాపించబడిన నన్నయవాణి విశ్వవిద్యాలయ పత్రిక ద్వారా విశ్వవిద్యాలయం పరిధిలోని అల్లూరి సీతారామరాజు జిల్లా, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కాకినాడ, ఏలూరు జిల్లాలో అనుబంధ కళాశాలలకు విశ్వవిద్యాలయ సమాచారం సులభంగా చేరుతుంది. ప్రతీ సోమవారం విశ్వవిద్యాలయ వారపత్రిక అనుబంధ కళాశాలల వాట్సప్ గ్రూప్ లలో హల్ చల్ చేస్తుంది. నన్నయవాణి పత్రిక కేవలం సమాచార మాధ్యమం మాత్రమే కాకుండా విశ్వవిద్యాలయ అభివృద్ధికి చారిత్రక సాక్షిగా నిలుస్తుంది. రెండవ వార్షికోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు

**సిహెచ్.ఆశీర్వాదం**
**ట్రెజరర్, అక్నూ అఫిలియేటెడ్ యూజీ/పీజీ కాలేజెస్ మేనేజ్మెంట్ అసోసియేషన్**

## నన్నయవర్సిటీ అభివృద్ధికి దర్పణం నన్నయవాణి



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి చిహ్నం వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారు స్థాపించిన నన్నయవాణి విశ్వవిద్యాలయ వారపత్రిక. నేను ఏ దేశంలో ఉన్న ప్రతీ సోమవారం ఉదయం నన్నయవాణి వాట్సప్ ద్వారా నాకు చేరుతుంది. ఎంతో తక్కువ ఖర్చుతో సమర్థవంతంగా నన్నయవాణి పత్రికను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నిర్వహిస్తుంది. నన్నయవాణిలోని సంపాదకీయం, విశ్వవిద్యాలయ సమాచారం, మంచిమాట ఎంతో ఆలోచనాత్మకంగా ఉంటాయి. వీసీ జగన్నాథరావు గారి నాయకత్వంలో విశ్వవిద్యాలయం మరితం అభివృద్ధి చెందాలని, విశ్వవిద్యాలయ అభివృద్ధికి చిహ్నంగా నన్నయవాణి మరిన్ని విజయాలను సాధిస్తూ వార్షికోత్సవాలను జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.

**ఆచార్య రోమన్ గంటా**
**వెక్టర్-బోర్న్ డిసీజెస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్**
**కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ (KSU)**

# నన్నయవాణి మూడో ఏడాదిలోకి..

**అభిప్రాయ మాలిక**

## నన్నయవాణి ద్వారా నన్నయ వాణి విద్యాభివృద్ధి వివరాలు



విశ్వవిద్యాలయంలో జరిగే విద్యాభివృద్ధి కార్యక్రమాలన్నీ నన్నయవాణి ద్వారా తెలుస్తున్నాయి. అంతేకాకుండా కొన్ని పుస్తకాల గురించి, మహనీయుల గురించి సమాచారాన్ని అందించడం ఎంతో బాగుంది. ప్రతివారం ఎడిటోరియల్, మంచి సూక్తిని అందిస్తున్నారు. పత్రికను చక్కగా నిర్వహిస్తున్న సంపాదక వర్గానికి అభినందనలు, అధికార వర్గానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**మంగెన వేంకట సత్యనారాయణమూర్తి**

AFDT **విద్యాసంస్థలు,మలికిపురం.**

## ఎప్పటికప్పుడు సంపాదీయ సమాచారం




సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రికి నన్నయ విశ్వవిద్యాలయం ఒకవరమయితే, దానికి నన్నయవాణి ఒక అలంకారం. సందర్భోచితంగా సమయస్ఫూర్తితో అందించే సంపాదకీయాలు విశేష ప్రాచుర్యాన్ని సంతరించుకుంటున్నాయి. విశ్వ విద్యాలయ సమాచారం ఎప్పటికప్పుడు అందరికీ అందుతోంది. సంపాదకవర్గానికి శుభాభినందనలు.

**డా. అరిపిరాల నారాయణరావు**

**తెలుగు శాఖాధ్యక్షులు(రి)**

**శ్రీ వై.ఎన్.కళాశాల, నర్సాపురం**

## నన్నయ వాణికి నమస్కారాలు



మొదటినుంచీ ఈ వాణిని చదువుతున్నాను. పలుకు వినూత్నంగా వుంది. మరిన్ని పేజీలతో.. సాహిత్యం ం యూనివర్శిటీకి చెందిన అన్ని విభాగాల నుండి ఉపయోగపడే అంశాలతో మరిన్ని, మరింత వెలుగులు విరజిమ్మాలని నా ఆకాంక్ష. సంపాదకులు నన్నయ వాణిని అద్భుతంగా నడపగలరు. వారికి, వారి టీమ్ కి నా హృదయపూర్వక అభినందనలు, శు భాకాంక్షలు.

**పెమ్మరాజు గోపాలకృష్ణ,**

**సీనియర్ సిటిజన్ స్టూడెంట్ ఆఫ్ నన్నయ,**

M.A., **(2016–18 బ్యాచ్)**

## "నన్నయ్య వాణి ఎందరికో నైపుణ్య వాణి"



ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయ "వాణి" – "నన్నయ్య వాణి" ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా నమస్సుమాంజలి తో "నా వాణి ".. సహజంగా వారం మెదలయ్యేది ఆదివారం తోనే కాని మనం ఆదివారాన్ని కాదని సోమవారం తో మెదలు పెడతాం, అలాగే పోయిన వారంలో జరిగిన , మరిచిన , చేయాల్సిన విషయాలను కూడా సోమవారం నాడు మనం మనన చేసుకుంటాం. మన "నన్నయ్య వాణి" ద్వారా ఆ వారంలో జరిగిన సమగ్ర విషయాలను , మనకు తెలియని ఎన్నో విషయాలను , అలాగే మనకు తెలియని తెలుసుకోవాల్సిన నైపుణ్యాలను, జ్ఞానాన్ని కూడా మనం ఈ వాణి ద్వారా తెలుసుకుంటున్నాము. ఎలాగైతే ఆ ఆదికవి "నన్నయ్య (వాణి : మాటలు, రచనలు) ఎందరో కవులకు స్ఫూర్తి, ఆదర్శం అయ్యాయో అలాగే ఈ మన విశ్వవిద్యాలయం మెదలు పెట్టిన "నన్నయ్య వాణి" కూడా మరెన్నో విశ్వవిద్యాలయాలకు స్ఫూరి, ఆదర్శం అవ్వాలని అవుతుందని ఆశిస్తూ..... దీన్ని ప్రారంభించిన వీ.సీ గారికి సంపాద మండలికి నా కృతజ్ఞతాభివందనాలు...

**డా.వై.వి. జగన్నాథ్ , ప్రిన్సిపాల్ , ఎస్.కె.ఎమ్ విద్యా కళాశాల , ముక్తేశ్వరం.**

## వీసీ గారి మానస పుత్రిక




సమాజపరిణామక్రమంలో తాను ఎక్కడ నిలిచినదో తన స్థానమేమిటో ఎప్పటికప్పుడు– ANUR విశ్వ విద్యాలయం కొలుచుకునే కొలబద్ద ం"నన్నయవాణి"! ఈపత్రిక–ప్రస్తుత ఉపకులపతులైన జగన్నాథరావు గారి మానసపుత్రిక! విశ్వవిద్యాలయభారతి తన రూపరేఖలను సుందరంగా తీర్చిదిద్దుకొనే దర్పణం ఇది! దీనివలన ANUR పారదర్శకత సంతరించుకుంది. ప్రచురితమౌతున్న ప్రతి కాలమ్ ఉన్నతాభిరుచులతో ఉదాత్తమైన అంశాలతో అన్ని విభాగాల వార్తలతో అచిరకాలంలోనే రంగుహంగు లన్ని సవదరించుకుంది. క్షణక్షణప్రవర్ధమానమై చెప్పుకో దగినస్థాయినిచేరుకుంది. రిజిస్ట్రార్ ఆచార్య అశోక్ గారు, డా.వాసు, శ్రీఆనంద్ తక్కిన సహాయకవర్గం అభినందనీయులు. ఉపకులపతుల శ్రద్ధాసక్తులకి వారిపట్టుదలకి,పని సంస్కృతికి ప్రత్యేకాభినందనలు. నన్నయవాణి సాధించినది–ఉత్తమశ్రేణి!– ఇది నిశ్చయం! శుభాకాంక్షలతో...

**ఆచార్య పొన్నపల్లి శ్రీరామారావు**

**బెంగుళూరు**

## విశ్వ విద్యాలయ అభివృద్ధికి దర్పణం




ప్రతి సోమవారం విశ్వవిద్యాలయ వాణిని,తాము చేస్తున్న కార్యక్రమాల బాణీని అంతర్గత విభాగాలకు, విశ్వవిద్యాలయ విద్యార్థులకే కాక శ్రేయోభిలాషులకు, సమాజానికి విశ్వవిద్యాలయ దైనందిన కార్యక్రమాలను, విద్యావిజ్ఞాన అభ్యుదయాన్ని తెలియపరుస్తూ సాంకేతిక విప్లవాలైన సోషల్ మీడియాతో పోటీపడుతూ డిజిటల్ రూపంలో తక్కువ ఖర్చుతో ఎక్కువమందికి సాహితీ పరిజ్ఞానంతో అందంగా విశ్వవిద్యాలయ అభ్యున్నతికి, ఉన్నతికి దర్పణంగా నిలుస్తున్న నన్నయవాణి రెండు వసంతాలు పూర్తిచేసుకుని మూడవ వసంతం అడుగుపెడుతున్న వేళ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. విద్యార్థులకు తమ విశ్వవిద్యాలయ అభివృద్ధిని, అన్ని విభాగాలలో జరుగుతున్న కృషిని తెలుసుకోవడానికి,అవగాహన కలగటానికి అందరికీ అర్థమయ్యే సరళమైన భాషలో మంచి సంపాదకీయాలతో, సూక్తులతో, మహనీయుల జీవితాలతో, జాతీయ పండుగలను విశ్లేషిస్తూ వస్తున్న నన్నయవాణి ఎంతో ప్రయోజనాత్మకంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అధికార వర్గానికి, సంపాదక మండలకి శుభాకాంక్షలు అందిస్తున్నాను.

డా.నరేంద్ర దేవనబోయిన

**ప్రిన్సిపాల్,వి.జె.ఎస్.ఫార్మసీ కళాశాల,దివాన్ చెరువు.**

## పత్రిక నిర్వాహకులకు అభినందన



విశ్వవిద్యాలయ సమాచారం, విద్యా విషయాలతో ప్రతి సోమవారం విశేషమైన సంచికగా పాఠకులకు విద్యార్థులకు నన్నయవాణి ఆనందాన్ని కలిగిస్తోంది. విశ్వవిద్యాలయాభివృద్ధి శ్రేయోభిలాషులందరికీ తెలుస్తోంది. మూడవ వసంతంలోకి ప్రవేశిస్తున్న నన్నయవాణికి శుభాకాంక్షలు. గోదావరి జిల్లాల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న అధికార వర్గం శ్రమ, ISO, AICTE వంటి విశేషమైన గుర్తింపును తీసుకొచ్చి, NAAC సాధనలో నిమగ్నమయి త్వరలో ఆ గుర్తింపును కూడా సాధిస్తారని భావిస్తున్నాను. సమర్థవంతమైన నాయకత్వంతో విశ్వవిద్యాలయాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపకులపతి మొక్కా జగన్నాథరావు గారి కృషి అంతా నన్నయవాణి ద్వారా మాకు తెలుస్తుంది. పత్రిక నిర్వాహకులకు శుభాభినందనలు.

**అప్పలరాజు అగరపు**

**ప్లాంట్ మేనేజర్, ఒమ్యా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రాజమహేంద్రవరం**